ప్రజాశక్తి

శనివారం 28 అక్టోబర్ 2023 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా



మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌పి పి.జాషువా, చిత్రంలో రికవరీ చేసిన సొత్తు, నిందితులు

ఇంటి దొంగల గుట్టురట్టు

● 'మణప్పురం' దోపిడీలో నిందితుల అరెస్టు

● రూ.3.87 కోట్ల సొత్తు రికవరీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా కంకిపాడులోని మణప్పురం గోల్డ్‌లోన్ బ్రాంచ్‌లో ఈనెల 16న జరిగిన దొంగతనం కేసులో నిందితులను శనివారం అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్‌పి పి.జాషువా తెలిపారు. బ్రాంచ్ హెడ్‌గా పనిచేస్తున్న రెడ్డి వెంకట పావని అందులో పనిచేస్తున్న సిబ్బంది సహాయంతో బ్రాంచ్‌లో ఖాతాదారులు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు తెలిపారు. దోపిడీకి గురైన బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు చెప్పారు. మచిలీపట్నంలోని తన కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఈ కేసు వివరాలను వెల్లడించారు. రెడ్డి వెంకట పావని ఈ ఏడాది జనవరి నుండి మణప్పురం గోల్డ్‌లోన్ కంకిపాడు బ్రాంచ్‌హెడ్‌గా పనిచేస్తోంది. గతంలో ఆమె బంటుమిల్లి బ్రాంచ్‌లో పని చేస్తున్నప్పుడు బంగారం తనఖా పెట్టడానికి వచ్చిన కత్తివెన్ను మండలం పోడు గ్రామానికి చెందిన రేవు దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. అక్కడి నుండి కంకిపాడుకు బదిలీపై వచ్చిన తర్వాత కూడా దుర్గా ప్రసాద్ అప్పుడప్పుడూ వచ్చి వెళ్లుండేవాడు. వారిద్దరి మధ్య ఉన్న పరిచయంతో రేవు దుర్గాప్రసాద్ బంగారం తనఖా పెట్టకపోయినా తనఖా పెట్టినట్లు చూపి డబ్బులు ఇస్తూ ఉండేది. ఈ నేపథ్యంలో సుమారు 1200 గ్రాముల బంగారు వస్తువులు తనఖా పెట్టినట్లు చూపి అతనికి సుమారు రూ.45 లక్షలు ఇచ్చింది. అంతేగాక ఖాతాదారులు తనఖా పెట్టిన రూ.3.87 కోట్ల విలువైన గోల్డ్ ప్యాకెట్లను ఈనెల 16న దుర్గా ప్రసాద్ సహాయంతో బ్రాంచి నుండి తీసుకెళ్లింది. ఖాతాదారులు పెట్టిన సుమారు 1744 గ్రాముల (మిగతా 6లో)

ఉమ్మడి కృష్ణాలో

31.22 లక్షల ఓట్లు

● ఎన్‌టిఆర్ జిల్లాలో 16.40 లక్షలు, ● కృష్ణాజిల్లాలో 14.83 లక్షలు ● మహిళా ఓటర్లే అధికం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ

ముసాయిదా ఓటర్ల జాబితాను శుక్రవారం రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం ఉమ్మడి కృష్ణాజిల్లాలో 31 లక్షల 22 వేల 345 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 16 లక్షల 39 వేల 542 మంది ఓటర్లు ఉండగా, కృష్ణాజిల్లాలో 14 లక్షల 82 వేల 803 మంది ఓటర్లు ఉన్నారు. రెండు జిల్లాల్లో నియోజకవర్గాల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాలను పరిశీలిస్తే... కృష్ణాజిల్లాలో గత ఏడాది తుది జాబితాలో 14,61,634 మంది ఓటర్లుండగా, తాజాగా ఓటర్ల సంఖ్య 21,169 పెరిగింది. పురుష ఓటర్లు 7 లక్షల 21 వేల 199 మంది, మహిళా ఓటర్లు 7 లక్షల 61 వేల 514 మంది, ఇతరులు 90 మంది ఉన్నారు. పురుష ఓటర్లకన్నా మహిళా ఓటర్లు 40,315 మంది ఎక్కువగా ఉన్నారు. కృష్ణాజిల్లాలో అత్యధికంగా పెనమలూరు నియోజకవర్గంలో 2,78,185 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా పెడనలో 1,62,832 మంది ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 16,39,542 మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 8 లక్షల 02 వేల 9 మంది, మహిళలు 8 లక్షల 36 వేల 986 మంది, ఇతరులు 157 మంది, సర్వీసు ఓటర్లు 390 మంది ఉన్నారు. పురుష ఓటర్లకన్నా మహిళా ఓటర్లు 34,977 మంది (మిగతా 6లో)

ఎన్‌టిఆర్ జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్లు

నియోజకవర్గం పేరు	పురుషులు	స్త్రీలు	ఇతరులు	సర్వీసు	మొత్తం
తిరువూరు	0,99,241	1,01,363	09	44	2,00,657
విజయవాడ పశ్చిమ	1,21,538	1,23,888	34	60	2,45,520
విజయవాడ సెంట్రల్	1,32,902	1,38,615	59	68	2,71,644
విజయవాడ తూర్పు	1,26,150	1,30,967	17	74	2,57,208
మైలవరం	1,30,824	1,37,943	18	50	2,68,835
నందిగామ	0,96,418	1,02,189	09	45	1,98,661
జగ్గయ్యపేట	0,94,936	1,02,021	11	49	1,97,017

కృష్ణాజిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్లు

నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
గన్నవరం	1,28,314	1,36,818	24	2,65,157
గుడివాడ	0,94,664	1,02,163	16	1,96,843
పెడన	0,80,776	0,82,051	05	1,62,832
మచిలీపట్నం	0,92,893	0,99,408	16	1,92,317
అవనిగడ్డ	1,02,073	1,04,731	20	2,06,824
పామర్రు	0,87,808	0,92,831	06	1,80, 645
పెనమలూరు	1,34,671	1,43,512	02	2,78,185
మొత్తం	7,21,199	7,61,514	90	14,82,803

అంబేద్కర్ స్మృతివనం పనులు వేగవంతం చేయండి

అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశం



సమీక్షలో మాట్లాడుతున్న సిఎం జగన్మోహనరెడ్డి, చిత్రంలో విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని స్వరాజ్య మైదానంలో రూ.400 కోట్లతో చేపట్టిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మృతివనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. పురపాలక, పట్టణాభివద్ధి శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల్లో కొనసాగుతున్న అభివృద్ధి (మిగతా 6లో)



ఎండుతున్న వరి పొలాలను పరిశీలిస్తున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, చిత్రంలో జి.నాగేశ్వరరావు, ఎల్.అజయ్‌ఘోష్ తదితరులు

ఎండుతున్న వరి పొలాలకు నీరందించండి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు డిమాండ్

ప్రజాశక్తి-బంటుమిల్లి : ప్రభుత్వం పూర్తిస్థాయిలో సాగునీటిని అందించడంలో విఫలమైందని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు విమర్శించారు. దీంతో వరి పొలాలు దెబ్బతింటున్నాయన్నారు. కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం పెందూరు గ్రామంలో సాగునీరందక ఎండిపోతున్న వరి పొలాలను శుక్రవారం నరసింహారావుతోపాటు (మిగతా 6లో)

సత్వరమే సమస్యల పరిష్కారానికి చర్యలు


'జగనన్నకు చెబుదాం'లో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం నిర్వహిస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన 'జగనన్నకు చెబుదాం' ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నందిగామ ఆర్‌డీవో రవీంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ (మిగతా 6లో)



జగనన్న చెబుదాంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహనరావుతో మాట్లాడుతున్న అర్జీదారులు

ఉల్లి ధరకు రెక్కలు



ప్రజాశక్తి-నందిగామ: నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. మొన్నటి వరకు కిలో టమాట రూ. 200 పైగా పలకగా.. ఇప్పుడు ఉల్లి వంతు వచ్చింది. గత నెల క్రితం వరకు వంద రూపాయలకు ఆరు కిలోల వరకు దొరికిన ఉల్లి.. ఇప్పుడు వందకు కేజీన్నరకు మాత్రమే దొరుకుతున్నాయి. మార్కెట్లలో కిలో రూ.45 నుంచి 55 వరకు విక్రయిస్తున్నారు. దీపావళి పండగ సీజన్ కావడంతో ముమ్ముందు ఈ ధరలు మరింత పెరగవచ్చనే అంచనాలున్నాయి. దేశంలోనే అతిపెద్ద ఉల్లి మార్కెట్ అయిన మహారాష్ట్రతో పాటు కర్ణాటకలోనూ భారీ వర్షాలు కురిశాయి. దీంతో ఉల్లి పంట దెబ్బతింది. ఫలితంగా బహిరంగ మార్కెట్‌లో వాటికి కొరత ఏర్పడింది. దాని కారణంగా ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక వర్షాలు సరిగాలేక కర్నూలు, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, చేవెళ్లలో పంట విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. పట్టణాలకు రావాల్సిన 80 నుంచి 100 లారీల ఉల్లి పంటలో కేవలం 20 శాతం మాత్రమే వస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. గత పదిహేను రోజులుగా, నిల్వ ఉంచిన ఉల్లిపాయల రాకపోకలు దాదాపు 40 శాతం తగ్గాయని అంటున్నారు.

నందిగామ రైతు బజార్‌లో బయట ప్రైవేటు వ్యాపారులు కౌంటర్‌లను అను సంధానం చేసుకుని నాసిరకం ఉల్లిపాయలను అమ్మించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతుబజార్ బయట రైతు బజార్ బోర్డు రేట్లుకే నాణ్యమైన ఉల్లిపాయలు అమ్ముతుంటే రైతు బజార్ లో మాత్రం సాంబారు ఉల్లిపాయలు(అంటే కుంకుడు కాయ సైజులో) బోర్డు రేట్లు అమ్ముతున్నారు. కొనుగోలు దారులు అడిగితే ఇంతకన్నా మంచివి ఎక్కడా దొరకవు, ఏరుకొని తీసుకొండి అంటూ ఇన్చార్జి ఇఓ సలహాలు ఇవ్వడం కొసమేరుపు. నందిగామలో ఉల్లిపాయల వ్యాపారులు సిండికేట్ గా మారి ఉల్లిపాయ లను భారీగా నిల్వలు చేసినట్లు సమాచారం. దాదాపుగా నందిగామలో 10 నుంచి 15 మంది ఉల్లి వ్యాపారులు ఉన్నారు. వీరు నాసిరకం ఉల్లిపాయలను తెప్పించి మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న గోడౌన్ లలో నిల్వ ఉంచి



కూలీల ద్వారా గ్రేడ్ చేయించి మంచివాటిని నిల్వ చేసుకొని, నాసిరకం అంటే (పాయ మధ్యలో కుళ్ళు ఉంటుంది. చూడటానికి లావుగా ఉంటుంది) తమ ఎజెంట్ లో ద్వారా రైతు బజార్ లో అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధరలు పెరిగినప్పుడు నాణ్యమైన ఉల్లిపాయలు (ప్రతి నిత్యావసర వస్తువుల ధరలు) వినియోగదారులకు అందించేందుకు మండల రెవెన్యూ అధికారి అధ్యక్షుతన పుడ్ సేఫ్టీ కమిటీ ఉండేది. ఇది ఇప్పుడు ఎక్కడా ఉందో భూతద్దం వేసి చూసిన కనిపించడం లేదు. నందిగామ రైతు బజార్ ను పర్యవేక్షణ చేయవలసిన మార్కెట్ కమిటీ అధికారులు, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు నేటి వరకు ఒకసారి అంటే ఒకసారి కూడా ఇటువైపు కన్నెత్తి చూడక పోవడంతో ఇక్కడ వ్యాపారుల దందా ప్రైవేటు మార్కెట్ మించిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతు బజార్‌పై నిఘా ఉంచి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.



మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే, మేయర్

ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని ఆరు సచివాలయాల పరిధిలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం వైద్యం చేయించుకున్నా ప్రజలకు మందులు పంపిణీ చేసి వైద్య పరీక్షలు ఏ రకంగా చేస్తున్నారో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష క్యాంపులకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు యరడ్ల అంజనేయ రెడ్డి, పడిగపాటి చైతన్యరెడ్డి, మైలవరపు మాధురి లావణ్య, కృష్ణ, అత్తులూరి ఆదిలక్ష్మి, పెద్దబాబు, మహదేవు అప్పజీరావు, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా వైద్య శాఖ అధికారి సుహాసిని పాల్గొన్నారు.

నందిగామలో కుక్కల బెడద

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో కుక్కల బెడద తో ప్రజలు భయ పడుతున్నారు. రాత్రివేళల్లో కుక్కల దాటికి తట్టు కోరిక



బయటికి రావటానికి భయ పడుతున్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ నందు శుక్రవారం నందిగామ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నందిగామ పురపాలక పరిధిలో కుక్కల బెడద అధికమవ్వడంపై, దానిపై ఎటువంటి నివారణ చర్యలు చేపట్టని అధికారుల తీరుపై ఖండించారు. సౌమ్య మాట్లాడుతూ నందిగామ పట్టణం లో పలు వార్డులలో కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. నెహ్రూ నగర్,కాకాని నగర్, పాత బస్టాండ్ సెంటర్, డివిఆర్ కాలనీ, కొత్త బస్టాండ్ సెంటర్, ముక్కపాటి కాలనీ ఇలా పట్టణంలోని అన్ని వార్డులలో వీధి కుక్కల ఇబ్బంది ఎక్కువగా ఉందన్నారు. రాత్రి వేళలలో వీధి కుక్కలు గుంపులుగా, సమూహాలుగా ఏర్పడి స్థానికుల వెంటపడి దాడులకు పాల్పడుతున్నాయన్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రజలు రాత్రివేళలో వారి అవసరాల నిమిత్తం బయటికి రావాలన్న కుక్కల భయంతో బయటకు వచ్చే పరిస్థితి లేదన్నారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్, అధికారులు వెంటనే స్పందించి ప్రజాప్రయోజనార్థం కుక్కల బెడదపై తగిన నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ క్రాప్ జాబితాలో పేర్లు సరిచూసుకోవాలి

ప్రజాశక్తి-మైలవరం: రైతులు ఈ క్రాప్ నమోదులో తమ పేర్లు నమోదు అయినదే లేనిది సరిచూసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మైలవరం, చంద్ర గూడెం గ్రామాలలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాఫ్ జాబితాను సామాజిక తనిఖీల్లో భాగంగా అన్ని గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించటం జరిగిందన్నారు. ఈ జాబితాను చదివి వినిపించుటకు గాను అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించవలసినదిగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈనెల 29వ తేదీ వరకు జాబితా అందుబాటులో ఉంటుందని అనంతరం ఫైనల్ లిస్టు ప్రదర్శించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తప్పొప్పులను సరిచేసుకోవాలని సూచించారు. ఈ క్రాప్ లో నమోదైన రైతులకు మాత్రమే పంట రుణాలు, పంటల భీమా, సున్నా వడ్డీ, పంట నష్టపరిహారం, పంట ఉత్పత్తుల అమ్మకం వంటి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సరణాలతిరుపతిరావు, చంద్రగూడెం పి ఎస్ ఎస్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, ఉప సర్పంచ్ రామోజీరావు, మండల వ్యవసాయ అధి కా రిని సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: తిరువూరు మండలం, కోకిలంపాడు సచివాలయంలో ఈక్రాప్ పంట నమోదు చేయించుకున్న రైతుల వివరాలను సోషల్ ఆడిట్ రిపోర్టును గ్రామ వ్యవసాయ సహాయకులు బండి కష్ణకుమారి చదివి వినిపించారు. రైతులు రిపోర్టులో ఏమైనా తప్పులు ఉంటే నాలుగు రోజుల్లో సచివాలయంలో తెలియజేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ జి.మాధవి లక్ష్మి, కార్యదర్శి ఫణికుమార్, చెరుకు రజిని పాల్గొన్నారు.

సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు సంబరాలు నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక నగర ప్రధాన కార్యదర్శి వెలగా శ్రీనివాస్ తెలిపారు. చెకుముకి సైన్స్ సంబరాలుకు సంబంధించిన గోడ పత్రికను ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక శుక్రవారం



విద్యా శాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో చెకుముకి సైన్సు సంబరాలు నిర్విఘ్నంగా జరుగుతున్నాయి అన్నారు.. ఈ సంబరాల్లో పదివేలకు పైగా పాఠశాలల నుండి ఏడు లక్షలకు పైగా విద్యార్థులు ఈ సంబరాల్లో ప్రతి ఏడాది పాల్గొంటున్నారనీ తెలిపారు.. దీనిలో భాగంగా నవంబర్ 10న పాఠశాల స్థాయిలోను, నవంబర్ 30న మండల స్థాయిలోనూ, డిసెంబర్ 17న జిల్లాస్థాయిలోనూ పరీక్ష నిర్వహించబడుతుందని తెలియజేశారు. విజయవాడ నగరంలో 100కు పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులలో సైన్స్ పట్ల జిజ్ఞాసను పెంపొందించడం కోసం చెకుముకి సైన్స్ సంబరాలను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు సిహెచ్ శోభన్ కుమార్ పాల్గొన్నారు.



భూముల రీసర్వే పరిశీలన

ప్రజాశక్తి-తిరువూరు: భూముల రీసర్వే చేస్తున్న తిరువూరు మండలంలోని కోకిలంపాడులో సరిహద్దు ఉన్న తెలంగాణా రాష్ట్ర భూముల హద్దులను తిరువూరు ఆర్డీవో కొత్తా మాధవి పరిశీలించారు. కోకిలంపాడులో తహశీల్దార్ సురేష్ బాబుతో కలిసి తెలంగాణా రెవెన్యూ అధికారులతో కలిసి విలేజ్ మ్యాప్ లను పరిశీలించారు. తెలంగాణా, ఆంధ్రా భూములకు ఉన్న సరిహద్దు రాళ్ళను కూడా పరి శీలించారు. ప్రస్తుతం ఉన్న సరిహద్దు రాళ్లలో ఏవిధమైన తేడా లేదని సర్వేయర్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మాధవి, ఎంపిపి భారతి, మాజీ సర్పంచ్ వెంకట నర్సిరెడ్డి, రెవె న్యూ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

బైక్ ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి-మైలవరం: బైక్ ఢీకొని ఒకరు మృతిచెందిన సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలవరం చిన్న హరిజనవాడకు చెందిన కంభంపాటి మరిదాసు (52) కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో టీవీఎస్ ఎక్సెల్ పై కూలి పనులకు వెళ్తూ చిన్న హరిజనవాడ బైపాస్ వద్ద ఉన్న నాలుగు కుడలి సెంటర్లో రోడ్డు దాటే ప్రయత్నం చేస్తుండగా ఎల్బ్ ఆర్ సి కళాశాలకు చెందిన విద్యార్థులు ద్విచక్ర వాహనం పై కళాశాలకు వస్తుండగా టీవీఎస్ ఎక్సెల్ ను ఢీకొట్టారు. ఈ ఘటనలో మరిదాసు అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన స్థలం చేరుకున్న ఎస్ఐ హరిప్రసాద్ పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి కుప్పలను తొలగించాలి : కమిషనర్

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణ పరిధిలో 11వ వార్డు నందు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం కాకతీయ నగర్, రైతుపేట, నేతాజీ నగర్ నందు పర్యటించారు. వార్డులోని రోడ్లపై మట్టి కుప్పలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. నేతాజీ నగర్ లోని బోర్ పంపులను పరిశీలించి మరమ్మత్తులకు గురి అయిన బోర్ పంపులను త్వరితగతిన బాగుచేసేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వార్డు అపరిశుభ్రంగా వుండటాన్ని పరిశీలించి శుభ్రము చేయించి బ్లీచింగ్ చల్లించవలసినదిగా సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య పనులలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. వార్డులోని ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా వుండటంతో సంబంధిత స్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని సిబ్బందిని



ఆదేశించారు. దోమల నివారణ నివారణలో భాగంగా వెక్టార్ కంట్రోల్ మెదడ్స్ ప్రకారం మురుగునీటి కుంటలలో వెక్టో బాక్, పైరిప్రోక్జిన్ లను పిచికారి చేసే విధానాన్ని పరిశీలించారు. తప్పకుండా ప్రతి 11 రోజులకొకసారి దోమల మందు పిచికారి చేయించాలని తెలిపారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: స్వయం ఉపాధి కోసం మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేసినట్లు నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలో గాంధీ సెంటర్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ ను నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మార్కెట్లోని పలు స్టాళ్లను సందర్శించి, పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ వైయస్సార్ చేయూత, ఆసరా తో పాటు సున్నా వడ్డీ రుణాలతో లబ్ధి పొందిన పొదుపు సంఘాల మహిళలకు స్వయం ఉపాధి కోసం అర్బన్ మార్కెట్లు చక్కటి వేదిక అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించటం మెప్మా లక్ష్యమని పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను విక్రయించుకోవడానికి.. వాటిని మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలు



మెప్మా అర్బన్ మార్కెట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

తమ ఇళ్లల్లో తయారుచేసిన పచ్చళ్ళు, ఆహార ఉత్పత్తులు, వస్త్రాలు, ఎంబ్రాయిడరీ వర్క్, హ్యాండీక్రాఫ్ట్, బుట్టలు, జ్యూట్ బ్యాగులు, గహాలంకరణ వస్తువులు, ఫ్యాన్సీ, వన్ గ్రామ్ గోల్డ్ లాంటివి వీటిలో విక్రయించుకోవచ్చన్నారు. జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని పొదుపు సంఘాల మహిళలు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-మైలవరం: మైలవరంలోని 11కెవి బైపాస్ ఫీడర్ విద్యుత్తు లైన్లో మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం తొమ్మిది నుండి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ గార్లపాటి రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, ఆల్ఫా హోటల్, నూజివీడు రోడ్డు, దేవుని చెరువు ఏరియా ప్రజలు సహకరించాలని కోరారు.

'ప్రజా రక్షణ భేరి' గోడపత్రికల ఆవిష్కరణ


ఘంటసాలలో...

ప్రజాశక్తి-ఘంటసాల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 15న విజయవాడలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా రక్షణ బేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఘంటసాల సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు మాట్లాడుతూ ప్రస్తుతం పాలిస్తున్న ప్రభుత్వాలు తీసుకుంటున్న తెలివితక్కువ నిర్ణయాలు వల్ల భవిష్యత్తు ప్రజల జీవన విధానం ప్రశ్నార్థంకంగా మారిందన్నారు. ఈ నిర్ణయాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా రక్షణ బేరి కార్యక్రమంలో ప్రజలందరూ విరివిగా పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరావు, సిపిఎం నాయకులు బలే రమేష్, బలే చింతయ్య, గోరు ముచ్చు వెంకటేశ్వరావు, నాగేశ్వరావు, విష్ణు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : లౌకిక వాదం ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివద్ధి కోసం చలో విజయవాడ నవంబర్ 15న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరి శివ నాగేంద్రం అన్నారు. శుక్రవారం నాడు ఉయ్యూరు పట్టణంలో 15వ వార్డు శాఖ, జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కరపత్రాలు, బ్రోచర్లు ఆవిష్కరించారు. అనంతరం శివ నాగేంద్ర మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశం అస్తవ్యస్తం తయారయిందని అన్నారు. బిజెపి పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి పాలనలో పేద ప్రజలకు విద్య వైద్యం వంటి మెరుగైన వసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. నిత్యవసర సరుకుల ధరలు అధికంగా పెంచి మరొకపక్క గ్యాస్ పెట్రోల్ డీజిల్ కరెంటు వంటి చార్జీలు పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు వేస్తున్నారని అన్నారు. కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ విజయవాడలో సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియం లో జరిగే బహిరంగ సభను వేలాది మంది ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి రాజేష్ పట్టణ కమిటీ సభ్యులు సజ్జ బాలగంగాధర్ ఇస్మాయిల్ కీర్తి వీరయ్య శాఖ సభ్యులు బిట్ర శీను, బిట్రా దుర్గారావు వెంకయ్య చింతయ్య చిన్నికష్ణ పాల్గొన్నారు.


ఉయ్యూరులో..

బహిరంగ సభ కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి నవంబరు 10వ తేదీ స్థానిక ఏటీఎం సెంటర్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు ప్రజలకు పిలుపునిచ్చారు. చల్లపల్లిలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలంటూ మండల పరిధిలోని నాదెళ్లవారిపాలెం, నిమ్మగడ్డ,యార్లగడ్డ గ్రామాలలో శుక్రవారం విస్తృతంగా పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో నవంబర్ 15న నిర్వహించే ప్రజారక్షణభేరి అనుబంధంగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజారక్షణ భేరి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రజా జాత ఉదయం 8 గంటలకు అమర్ స్థూపం వద్దకు వస్తుందని, జెండా ఆవిష్కరణ అనంతరం ర్యాలీగా బయలుదేరి ఏటీఎం సెంటర్ కు చేరుకుంటుందని అన్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలో రాష్ట్ర నాయకులు పాల్గొని దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఉపన్యసిస్తారన్నారు. కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, మేడేపల్లి వెంకటేశ్వ రరావు, అవనిగడ్డ సాంబయ్య, మాతంగి లక్ష్మయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని తుంగలవారి పాలెం గ్రామంలో గల ఎంపియుపి స్కూల్ పాఠశాలలోని విద్యార్థులకు పెన్నులు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. శుక్రవారం ఆ గ్రామ వాస్తవ్యులు అందే పాండు రంగారావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన ముగ్గురు కుమారులు పాఠశాలల్లోని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట మాణిక్యా లరావు, ఉపాధ్యాయులు దాతలు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న బండి రామకృష్ణ

అన్నసమారాధనకు విరాళం

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం 11వ డివిజన్లో దసరా మహొత్సవాన్ని పురస్కరించుకొని జరుగుతున్న సమారాధన మహొత్సవానికి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ శుక్రవారం పదివేల రూపాయలు కమిటీ సభ్యులకు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, శాయన శివ,బండికరుణాకర్, సిద్దు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు : తహశీల్దార్

- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి-గన్నవరం : 'గన్నవరం రైతుబజార్లో ధరల దోపిడీ'పై ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి రెవెన్యూ అధికారులు శుక్రవారం స్పందించారు. తహసీల్దారు నరసింహారావు, ఆర్ఐ ఉదయ్, డిటి ప్రధాన్, రైతు బజార్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాప్ నెంబర్ మూడులో రెండు రకాల ఉల్లిపాయలు అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లుగా గుర్తించారు. షాప్ నెంబర్ 12లో వెల్లుల్లిపాయలు అధిక రేట్లకు విక్రయిస్తున్నట్టుగా గుర్తించి షాపుల నిర్వాహకులకు వార్నింగ్ ఇచ్చారు. ఇద్దరి వద్ద నుండి స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్నారు. అధిక రేట్లకు కూరగాయలు, ఇతర పచారి సామాగ్రి విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని నరసింహారావు చెప్పారు. ఆ తర్వాత షాపుల వారీగా రైతుల వివరాలు, వ్యాపారుల వివరాలు పరిశీలించారు. మీ ఇష్టం వచ్చినట్లుగా వ్యాపారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం పేదలకు, సామాన్య ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో రైతుబజార్ను అందుబాటులోకి తీసుకువచ్చారని, దీంట్లో నిర్ణయించిన రేట్లకే కూరగాయల విక్రయించాలని చెప్పారు. ఎస్టేట్ అధికారి నిర్లక్ష్యంగా ఉండకూడదని అన్నారు. కొంతమంది కావాలని ఈ విధంగా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిని ఉపేక్షించమని తాహసిల్దార్ పేర్కొన్నారు. రైతు బజారులో మొత్తం 65 దుకాణాలు ఉండగా వాటిలో 32 అద్దె ప్రాతిపదికన నడుస్తున్నాయన్నారు. అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు విచారణలో తేలడంతో ఆరు దుకాణాలు మూసి వేయాలని ఆదేశాలు ఇచ్చారు. రైతు బజారు ఎస్టేట్ ఆఫీసర్ చంద్రమోహన్, మరో ఉద్యోగిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.


రైతుబజార్లో షాపుల నిర్వాహకులను ప్రశ్నిస్తున్న తహసీల్దార్ నరసింహారావు

నేడు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ఏ1 మార్ట్ హాల్లో 8,9 తరగతుల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మానేపల్లి కోటయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5 గంటల వరకు ఈ పరీక్ష ఉంటుందని మల్టిపుల్ ఛాయిస్ విధానంలో నిర్వహించే ఈ పరీక్షలో మొదటి బహుమతిగా రూ. 5000, రెండో బహుమతిగా 2500, మూడో బహుమతిగా 1250, నాలుగో బహుమతిగా రూ 500 నగదు బహుమతి అందిస్తామన్నారు. చెప్పారు మరిన్ని వివరాల కోసం మానేపల్లి కోటయ్య 955 07 94 072 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-గన్నవరం : పంట నష్ట బోయిన రైతులకు, వ్యవసాయ కూలీలు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రాష్ట ప్రభుత్వాన్ని గన్నవరంనియోజక వర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కట్టవరపు విజయరావు డిమాండ్ చేసారు.. శుక్రవారం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు ఉంగుటూరు మండలం తెల్లప్రోలు గ్రామ సచివాలయం కార్యదర్శికి రైతు సంఘంజిల్లా కార్యవర్గ సభ్యులు శనగ సుబ్బారెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. ఆత్కూరు, పెద్దఆటపల్లి, చిన్న అవుటపల్లి గ్రామ సచివాలయంలోని కార్యదర్శులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్టవరపు విజయరావు మాట్లాడుతూ. వర్షాభావం తక్కువగా ఉన్న మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలన్నారు. రైతులకు కౌలు రైతులకు పంట రుణాలు మాఫీ చేయాలని, వ్యవసాయంపై ఆదారపడిన కుటంబలను గుర్తించి కరువు భత్యంగా 35 కిలో బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని, వ్యవసాయ పనులు లేని ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం క్రైంద రోజుకు 600 రూపాయలు, 200 రోజులు పని దినాలు కల్పించాలని, కరువు ప్రాంతంలో విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని రైతులకు రుణమాఫీ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంగళ్ల శివయ్య, వై నాగరాజు,వెంగళ్ల రంగారావు, పరమట నరేష్, కట్టవరపు బెనర్జీ, సీహెచ్ వెంకటేశ్వరవు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై దృష్టిసారించాలి : వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడివాడ : ప్రతిపక్ష నాయకులను విమర్శించ టానికి, మంత్రిగా ఉన్నా వారి శాఖలపై కనీసం అవగాహన లేని మంత్రులు రాష్ట్రంలో ఉండటం దురదుష్టకరమని టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక సత్యనారాయణపురంలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్తో కలసి వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో వర్షాకాలంలో చిన్న పాటి వర్షానికి పొలాలు మునిపోయాన్నారు. కానీ నేడు సాగునీరు అందక వరిపొలాలు ఎండిపోతున్నాయన్నారు. రాష్ట్రంలో ఏది జరిగిన తనదైన బుతులతో మాట్లాడే కొడాలి నాని నియోజవర్గం గుర్చి మాట్లాడితే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

ఈక్రాప్‌పై అభ్యంతరాలుంటే తెలపండి : ఎఓ



ఘంటసాలలో...

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలంలో ఖరీఫ్-2023 పంటకాలంలో 8026 రైతులకు చెందిన 18,429 ఎకరాలను సాగు చేసిన పంట వివరాలతో ఈ-క్రాఫ్ లో నమోదు చేయటం జరిగిందని ఏవో కె.మురళీకష్ణ తెలిపారు. శుక్రవారం పలు రైతు భరోసా కేంద్రాల్లో జాబితాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంట వివరాలతో కూడిన ముసాయిదా జాబితాలను సామాజిక తనిఖీ కొరకు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో 29వ తేదీ వరకు ప్రదర్శించటం జరుగుతుందని, ఈ-క్రాఫ్ లో నమోదు చేసిన వివరాల తాలూకా ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు అర్జీ రూపంలో తెలియజేస్తే పరిశీలించి తగు మార్పులు, చేర్పులు చేయటం జరుగుతుందన్నారు. అనంతరం తుది జాబితా ఆధారంగా ధాన్యం సేకరణ, పంటల బీమా, సున్నా వడ్డీ రుణాలు వంటి పథకాలకు ఈ- క్రాఫ్‌లోని వివరాలను ప్రామాణికంగా తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి ఖరీఫ్ 2023 వంట కాలంలో ఈ క్రాఫ్ లో నమోదైన వివరాలను రూఢీ చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో మోపిదేవి మండల వ్యాప్తంగా 11 వేల ఎకరాల్లో రైతులు వరి పంట పండిస్తున్నట్లుగా ఈక్రాప్ ద్వారా నమోదు పూర్తయినట్లు మండల వ్యవసాయ అధికారి హెప్సిబారాణి తెలియజేశారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ క్రాప్ వివరాలను రైతులకు తెలిసేలా జాబితా రూపొందించి ప్రదర్శనగా ఉంచామన్నారు. రైతులకు ఏమైనా సవరణలు అవసరమైతే ఆర్బికే ల వద్దకు వచ్చి వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలియజేస్తే మార్పు చేర్పులు చేస్తామని తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

శ్రమ ఒకరిది... ఫలితం మరొకరికి

- దసరా పారిశుధ్య పనిలో దోపిడీకి గురైన కార్మికులు
- కాంట్రాక్టర్ వెనుక వైసిపి నేతల హస్తం?
- అక్రమాలపై విచారణకు కార్మిక సంఘాల డిమాండ్



ప్రజాశక్తి-విజయవాడ: శ్రమ ఒకరిది...ఫలితం మరొకరికి అన్న చందంగా తయారైంది దసరా నవరాత్రి ఉత్సవాల్లో పారిశుధ్య నిర్వహణ పరిస్థితి. కార్మికులకు దక్కాల్సిన రూ.వెయ్యిలో కాంట్రాక్టర్ రూ.500 మిగుల్చుకున్నట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో కార్మికులతో పని చేయించిన మేస్త్రీలను అడ్డం పెట్టుకొని, సదరు కాంట్రాక్టర్ భారీ మొత్తంలో మిగుల్చుకున్నట్లు తెలిసింది. అధికార వైసిపి నేతలు, విఎంసిలోని పాలకవర్గం అండతో సదరు కాంట్రాక్టర్ భారీగానే మిగుల్చుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా రెండు షిఫ్ట్‌లు కార్మికులతో పని చేయించి, అతి తక్కువ కూలి మాత్రమే కార్మికులకు ఇచ్చి వారి గ్రామాలకు అత్యంత గోప్యంగా పంపించినట్లు తెలిసింది. ముందస్తుగా కార్మికులతో కుదుర్చుకున్న ఒప్పందానికి విరుద్ధంగా కనీసంగా భోజన సదుపాయం కల్పించకుండా, మంచినీరు, మరుగుదొడ్డి, నిద్రించడానికి అనువైన స్థలం చూపించకుండా సదరు కాంట్రాక్టర్ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు బాధిత కార్మికులు వాపోతున్నారు.

ఈ నెల 24వ తేదీతో ముగిసిన దసరా ఉత్సవాలకు పారిశుధ్య పని కోసం వెయ్యి మంది కార్మికులను వినియోగించాలని, దానికయ్యే రూ.36 లక్షలు విఎంసి చెల్లింపులు చేస్తుందని ముందస్తుగా దుర్గగుడి అధికారులు విఎంసి అధికారులతో కుదుర్చుకున్న ఒప్పందం. ఈ నిధులను తరువాత దేవాలయం విఎంసికి చెల్లింపులు చేసే విధంగా అధికారులు నిర్ణయించారు. కానీ సదరు కాంట్రాక్టర్ కార్మికులను తీవ్ర మోసం చేసినట్లు తెలిసింది. కనీసం మంచినీటి సదుపాయం కూడా కల్పించలేదు. మరుగుదొడ్డి సదుపాయంతో పాటు స్నానం చేసే పరిస్థితి విఎంసి కార్యాలయం పరిధిలో అవకాశం కల్పించకపోవడంతో పురుషులతో పాటు మహిళలు కూడా బయటకు వెళ్లి అత్యంత దారుణమైన పరిస్థితిని ఎదుర్కొన్నారు. సత్రాల్లో అరకొర భోజనం చేసి రోజంతా పారిశుధ్య పని చేయాల్సి వచ్చిందని పల్నాడు జిల్లాకు చెందిన ఇద్దరు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసంగా కంటినిండా నిద్రపోవడానికి కూడా విఎంసి నూతన బిల్డింగ్‌లో సరైన సదుపాయం లేదని, దోమల బెడదతో పలు రోగాల బారిన పడాల్సి వచ్చిందని వాపోయారు. కృష్ణానది గుంతల్లో పారుదల లేని నీటిలోనే స్నానం చేసినట్లు తెలిపారు. కార్మికులకు అందాల్సిన నగదును మధ్యదళారులు, పలువురు అధికార వైసిపి నేతలు, ప్రజాప్రతిధులు కలిసి పంచుకున్నట్లు పలువురు కార్మికులు విమర్శిస్తున్నారు. సక్రమంగా ఒక షిఫ్ట్ ప్రకారం రూ. 500 చెల్లించాలని, అదనపు పని చేయించినా అదనపు కూలి చెల్లించాలని, కానీ ఇవేవి ఇక్కడ ఈ సారి వర్తించలేదని వాపోతున్నారు. పారిశుధ్య నిర్వహణలో కార్మికులకు అందాల్సిన నగదు పంపిణీలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపితే మరిన్ని వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

సిపికి తొమ్మిది ఫిర్యాదులు



ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా శుక్రవారం డయల్ యువర్ పోలీసు కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 నెంబర్‌కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమీషనర్‌కు తెలిపారు. వీటిలో ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థికనేరాలు, స్థలం తగాదాలు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ తొమ్మిది మంది కాల్స్ చేయగా పోలీస్ కమీషనర్‌కు సంబంధిత పోలీస్ స్టేషన్ యస్.హెచ్.ఓ.లతో, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని సి.పి ఆదేశించారు. డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేయడానికి, పోలీసుల పట్ల విశ్వాసాన్ని కల్పించుటకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని సి.పి అన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం : విష్ణు



ప్రజాశక్తి-విజయవాడ: ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ప్రకాష్ నగర్లోని అర్బన్ హెల్త్ సెంటర్ నందు శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ సుహాసిని, స్థానిక కార్పొరేటర్ అలంపూర్ విజయలక్ష్మితో కలిసి ఆయన పాల్గొన్నారు. వైద్య సేవలను అందిస్తున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు శ్రీరామరక్ష లాంటిదని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. ప్రతి కుటుంబానికి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించి.. వారి ఆరోగ్యానికి పూర్తి భరోసాను కల్పిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులయితే పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ.. వైద్య సేవలను పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం రోగులకు మందులు, కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు నందెపు జగదీష్, నాయకులు అలంపూర్ విజయ్, వీరబాబు, డాక్టర్లు, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దసరాకు ఆర్‌టిసి ఆదాయం రూ.2 కోట్లు

ప్రజాశక్తి-విజయవాడ: దసరా పండగ సందర్భంగా ఆర్‌టిసి ప్రజా రవాణా ద్వారా ఎన్‌టిఆర్ జిల్లాకు రెండు కోట్లు ఆదాయం వచ్చినట్లు జిల్లా ప్రజారవాణా అధికారి (ఆర్‌ఎం) యం యేసుదానం తెలిపారు. తనను కలిసిన ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ...దసరా పండగను పురస్కరించుకొని గత పది రోజుల పాటు ఆర్టీసి సర్వీసులు పూర్తి స్థాయిలో ఉపయోగించడం జరిగిందన్నారు. ఈ ప్రయాణికుల రద్దీ మరో రెండు రోజుల పాటు ఉంటుందని ఆర్‌ఎం అన్నారు. దసరా పండుగకు ముందు, ఆ తరువాత ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు జిల్లా వ్యాప్తంగా 900 ఆర్టీసి సర్వీసులను నడిపినట్లు ఆర్‌ఎం వివరించారు. గడిచిన పది రోజుల కాలంలో 4.45 లక్షల కిలోమీటర్లు ఆర్టీసి సర్వీసులు తిరిగాయన్నారు. తద్వారా రూ. రెండు కోట్ల ఆదాయం ఆర్టీసికి వచ్చిందన్నారు. మొత్తంగా 64 శాతం ఒ.ఆర్ వచ్చిందన్నారు. ఇదే దసరా పండగకు గత ఏడాది రూ. రెండు కోట్లు ఆదాయం వచ్చిందని, ఆనాడు కూడా 900 సర్వీసులను ఉపయోగించగా, 63 శాతం ఆనాడు ఒఆర్ వచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రయాణికుల రద్దీ ఒకటి, రెండు రోజులు ఉంటుందని, ప్రయాణికుల అవసరాల కనుగుణంగా సర్వీసుల ఏర్పాటు ఉంటుందని ఆర్‌ఎం యేసుదానం అన్నారు. జిల్లాలోని ఆయా డిపోల పరిధిలోని పలువురు అధికారులు, సిబ్బంది మొత్తం 20 మంది పిఎన్ బస్‌స్టేషన్‌లో సర్వీసులను కంట్రోల్ చేస్తూ ఎప్పటికప్పుడు ప్రయాణికుల అవసరాలకనుగుణంగా సర్వీసులను నడపడం జరిగిందన్నారు. ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసినా సాధారణ టికెట్ ధర మాత్రమే ప్రయాణికుల వద్ద నుంచి చార్జీ వసూలు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా ఎటువంటి లోపాలు, ఇబ్బందులు తలెత్తకుండా నిర్దేశించిన సమయాల్లో సర్వీసులను నడిపి, దసరాను విజయవంతం చేయడం జరిగిందన్నారు. దసరాకు అన్ని రకాలుగా సహకరించిన ప్రయాణికులకు, అలాగే సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నట్లు ఆర్‌ఎం పేర్కొన్నారు.



'మత్తుకు దూరంగా ఉండండి'

ప్రజాశక్తి-విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌లోని యమ్ కె బేగ్ నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇనిస్పెక్టర్ వి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దు అని అన్నారు. మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని పేర్కొన్నారు. సరి అయిన అవగాహన లేక మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న వారు ఎక్కువ మంది వున్నారని అన్నారు. ముందుగానే సరి అయిన అవగాహన పెంచుకొని జీవితాలను చక్క దిద్దికోవాలని అన్నారు. మొదట్లో సరదాగా తీసుకునే మత్తపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలు అవుతారనిన్నారు అని పేర్కొన్నారు. అది నేర ప్రవత్తివైపు కూడా ప్రేరేపిస్తుందని. ముఖ్యంగా విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వారిని సన్మార్గంలో నడిపించాలని కోరారు. నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ యస్ జాకబ్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమములో నవ జీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ యం డి వసంత కుమారి, మహిళా సంరక్షణ కార్యదర్శులు వై బేబీ రవీనా, సి లక్ష్మి సింధు, సి హెచ్ సరితా దేవి, పి రమణ పాల్గొన్నారు.



కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లో ప్రభుత్వం తగిన ప్రాధాన్యతను కల్పిస్తోందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ నిధులతో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక రాము, యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్‌బాబుతో కలిసి ఉదయభాను కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక రంగాల అభివద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు మండల శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసిలు వూట్లా నాగమణి, యేసుపోగు దేవమణి, ఎంపిపీ కొలుసు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

'నాణ్యమైన విత్తనాలు అందించాలి'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్ కెఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ ఎం మల్లికార్జున రెడ్డి, డాక్టర్ బి శ్రీనివాసులురెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిశీలించి తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. బి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు, ప్రధాని శాస్త్రవేత్త డాక్టర్ పి మధువాణి తదితరులు పాల్గొన్నారు.

జిపిఎస్ వద్దు... ఒపిఎస్‌ను అమలు చేయండి

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నందిగామ: ప్రభుత్వం దుర్మార్గంగా తీసుకొచ్చిన జిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పాత పెన్షన్ విధానమును అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం నందిగామ మండల యుటిఎఫ్ శాఖ నూతన కౌన్సిల్ సమావేశం కంచర్ల సుబ్బారావు భవన్‌లో జరిగింది. మండల అధ్యక్షుడు గోనుగుంట్ల యలమందయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశం నందు ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను చర్చించి ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేసే విధానాలను విడనాడాలన్నారు. ఉపాధ్యాయులు ప్రజలతో మమేకమై ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగానికి నష్టం కలిగించే అంశాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఉద్యోగులకు రావలసిన పిఆర్సి బకాయిలను, పిఎఫ్ రుణాలు, పార్ట్ పేమెంట్లు, ఏపీజేఎల్ఐ మెచ్యూరిటీస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కుక్కడపు శ్రీనివాసరావు వ్యవహరించారు. మండల గౌరవాధ్యక్షులుగా ములుగు శ్రీనివాసరావు, అధ్యక్షులుగా బెనర్జీ, సహాధ్యక్షులుగా ఎస్‌కె సుభాని, సహాధ్యక్షురాలుగా జి.గిరి సుజా, ప్రధాన కార్యదర్శిగా చిన్నం నరసింహారావు, కోశాధికారిగా గడ్డం లక్ష్మీనారాయణ, కార్యదర్శులుగా ఎస్‌కే నాగుల మీరా, జి.ఎలమందయ్య, టి వెంకటేశ్వరరావు, వేల్పుల భూషణం, పి.వి.సుహాసిని ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ హరినాథ రెడ్డి , జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కోడూరులో పొలాలు పరిశీలిస్తున్న బుద్ధప్రసాద్



గుడ్లవల్లేరులో పరిశీలిస్తున్న వెనిగండ్ల రాము

ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులకు ఇబ్బందులు

- మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

ప్రజాశక్తి- కోడూరు : వైసీపీ ప్రభుత్వం రైతుల్ని శిక్షించే ప్రభుత్వమే కానీ రైతులని రక్షించే ప్రభుత్వం కాదని, ప్రస్తుతం రైతులకు జరుగుతున్న నష్టం ప్రభుత్వం సృష్టించిందేనని, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం కోడూరు మండలం మందపాకల శివారు 2-3 నెంబర్ల పంట కాలవల కింద సాగునీరు అందక ఎండుతున్న పంట పొలాలను స్థానిక పార్టీ నేతలతో కలిపి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ముందు చూపుతో చంద్రబాబు చేపట్టిన పట్టిసీమ ను వట్టిసీమ అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మొహం చెల్లక ఈ నాలుగు సంవత్సరాలు పట్టిసీమ మోటార్లను బ్రష్టు పట్టించారని కానీ నేడు అదే పట్టిసీమ గతి అయిందన్నారు. పట్టిసీమ వద్ద మోటార్లతో తోడుతున్న నీటిని కృష్ణా నదిలోకి తీసుకురావడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయినందువల్లే నేడు రైతులకి ఈ పరిస్థితి ఎదురైందన్నారు. సాగునీరు అందక పంట పొలాలు ఎండుతుంటే స్థానిక ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని రైతన్నల ఆర్తనాదాలు వీరికి వినిపించడం లేదన్నారు. స్థానిక పరిస్థితులను పరిశీలించి రైతులకు నీరు అందిచి, ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందిస్తామని హామీ ఇవ్వవలసిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉందన్నారు. ఇప్పటికైన స్పందించి దిగుప్రాంత రైతులకు సాగునీరు అందించకుంటే టిడిపి జనసేన పార్టీలో తరపున సాగునీటి ఉద్యమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, ఉల్లి శేషగిరి స్థానిక టిడిపి జనసేన నాయకులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలం లోని చంద్రాల గ్రామంలో సాగునీరు అందక బీడులిచ్చిన వరి పొలాలను టిడిపి నాయకులు వెనిగండ్ల రాము శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేతకాని తనం కారణంగా రైతులు నష్టపోతున్నారని అన్నారు. ప్రాజెక్టుల నిర్వహణ సరిగా లేని కారణంగానే నీటిని నిలవ చేయటం లో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు.పంట కాలవలు, బోదులు పూడికలు తీయని కారణంగా వరి పొలాలకు నీరు అందలేదని, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే నేడు రైతు నష్టపోవాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. ప్రతిపక్షాలను విమర్శించే ఎమ్మెల్యే కొడాలి నాని రైతు సమస్యల పైన దష్టి సారిస్తే బాగుంటుందని అన్నారు. గతంలో పడిన వర్షపు నీటిని నిలువ చేసుకోలేని ప్రభుత్వం నేడు రైతు కన్నీటికి కారణం అయిందని అన్నారు. నాలుగు రోజుల్లో రైతుకి న్యాయం జరగకపోతే ఇరిగేషన్ కార్యాలన్నీ ముట్టడిస్తామని హెచ్చరించారు. సొల్లు కబుర్లు చెప్పే కొడాలి నాని కి రైతు కష్టాలు కనపడట్లేదాని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



బుద్ధప్రసాద్‌కు సమస్య వివరిస్తున్న మహిళలు

తాగునీరందించాలని మహిళల వినతి

ప్రజాశక్తి-కోడూరు : తమ గ్రామానికి త్రాగునీరు అందించకుంటే ఆత్మహత్యలే శరణ్యమని పాతిరెడ్డిపాలెం గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కోడూరు మండలం మందపాకల శివారు గ్రామాలలో ఎండుతున్న వరి పొలాలను పరిశీలించేందుకు వెళ్లిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ వద్ద వారి గోడును వెళ్ళబుచుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో త్రాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమను పట్టించుకునే నాధుడే కరువయ్యారని వాపోయారు. తాగునీటి సమస్య పరిష్కరిస్తామని ఇంటికి 1500 వందల రూపాయలు వైసీపీ నాయకులు వసూలు చేశారని ఆరోపించారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు అన్నారు. మీరే ఏదో విధంగా మా గ్రామ ప్రజల పరిస్థితి గుర్తించి త్రాగునీరు ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని మండలి ని కోరారు.

రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక దావాజీగూడెం పాడి రైతుల సంక్షేమానికి కృష్ణా మిల్క్ యూనియన్ పూర్తి తోడ్పాటు అందిస్తున్నట్లు విజయ డైయిరీ క్లస్టర్ రూట్ మేనేజర్ కే. ప్రసాద్ తెలిపారు. మండలంలోని దావాజీగూడెం పాల ఉత్పత్తుల పరస్పర సహాయ సహకార సంఘంలో 156 మంది పాడి రైతులకు 2,78,821 బోనస్‌లు సంఘ అధ్యక్షులు గొంది నరేంద్ర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడుతూ 2022-23 సంవత్సరాల్లో సంఘం రూ 4,98,506 నికర లాభం సాధించిందన్నారు. 70 శాతం బోనస్ రూపంలో రూ 2,78,821 పాడి రైతులకే అందజేసినట్లు తెలిపారు. అనంతరం అధికంగా గేద పాలు పోసిన ఖమ్మంపాటి నాగేశ్వరరావుకు మొదటి బహుమతిగా 5వేల రూపాయల విలువైన వెండి గిఫ్ట్, రెండో బహుమతిగా గద్దె రామ్మోహన్ రావుకు 4వేల రూపాయల విలువైన వెండి గిఫ్ట్లు అందజేశారు. అధికంగా ఆవు పాలు పోసిన గోడపాటినా గేశ్వరరావుకు మొదటి బహుమతిగా 3 వేల రూపాయల విలువైన గిఫ్ట్ రెండో బహుమతిగా పాతూరి ప్రవీణ్ కుమార్‌కు 2 వేల రూపాయల విలువైన వెండి గిఫ్ట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ పి. యాసిన్ సంఘ సభ్యులు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు అవనిగడ్డ విద్యార్థులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడలో నిర్వహించిన అండర్ 14 అండర్ 17 బాలుర విభాగంలో వాలీబాల్, ఖోఖో పోటీలకు అవనిగడ్డ కు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఈటి జి వీరకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖోఖో పోటీలకు అండర్ 14 విభాగంలో ఎనిమిదో తరగతి విద్యార్థి ఆర్ వరుణ్ కుమార్ ఎంపిక కాక, అండర్ 17 విభాగంలో 10వ తరగతి విద్యార్థి కే నవనీత్ ఎంపికైనట్లు చెప్పారు. అదేవిధంగా వాలీబాల్ పోటీలకు అండర్ 14 విభాగంలో ఎనిమిదో తరగతి విద్యార్థి కే మోహన్ సంజయ్ ఎంపిక కాగా, అండర్ 17 విభాగంలో పదవ తరగతి విద్యార్థి ఎల్ సిద్దు ఎంపికైనట్లు చెప్పారు వీరిని వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీఈటి

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఉయ్యూరు : హమాలీ కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలతో కూడిన వెల్ఫేర్ బోర్డ్‌ని ఏర్పాటు చేయాలని కష్ణాజిల్లా హమాలీ ముఠా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉయ్యూరులో స్థానిక సిఐటియు ఆఫీసు నందు కృష్ణాజిల్లా హమాలీ ముఠా వర్కర్స్ యూనియన్ ఇచ్చిన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎగుమతి,దిగుమతి వలన వేల కోట్ల రూపాయలు స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరుస్తున్న తరుణంలో హమాలీ కార్మికులకు ఎటువంటి భద్రతా లేని పరిస్థితి నెలకొందన్నారు. నిత్యవసర సరుకులు ధరలు అనేక రెట్లు పెరుగుతున్న పూట గడవక హమాలీ కార్మికుల అనేకమంది ఇబ్బంది పడుతున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం, పని భద్రతా వంటి చర్యలు తీసుకోవాలనిఆయన కోరారు. పౌరసరఫరాల సంస్థ హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన కోరారు. సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రతినెల మొదటి వారంలోనే బిల్లులు వేయాలని, కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు ఉయ్యూరు మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ హమాలీ కార్మికులు ఐక్యతతో తమ పనిని కాపాడుకోవాలని, వారి పని భద్రత కొరకు సిఐటియు ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఠా యూనియన్ నాయకులు భాస్కర్‌రావు , యూనియన్ జిల్లా కోశాధికారి ప్రభుదాసు, సహాయ కార్యదర్శి గోళ్ళ రామకష్ణ, రామాంజనేయులు, కమిటీ సభ్యులు, కే నాని, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు

- సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ



మాట్లాడుతున్న జమల పూర్ణమ్మ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పలు గ్రంధాలయ శాఖల భవనాల మరమ్మతులకు, ఇతర అభివద్ధి పనులకు నిధులు మంజూరు కోరుతూ పరిపాలన ఆమోదం కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుటకు జిల్లా గ్రంధాలయ సంస్థ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. శుక్రవారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ అధ్యక్షతన నగరంలోని వారి చాంబర్లో సంస్థ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి కష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయ భవన మరమ్మతుల కోసం 31 లక్ష రూపాయలను మంజూరు కోరుతూ పరిపాలన ఆమోదం కోసం పౌర గ్రంథాలయ శాఖ సంచాలకుల వారికి ప్రతిపాదనలు పంపుటకు సమావేశం తీర్మానించింది. అలాగే గుడివాడ ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయ పాత భవనమును కూల్చి నూతన భవన నిర్మాణానికి 1.85 లక్షల రూపాయలను పరిపాలన ఆమోదం కోసం ప్రతిపాదనలను పంపుటకు సమావేశం తీర్మానించినట్లు చైర్మన్ జమల పూర్ణమ్మ తెలిపారు. ఈ సమావేశంలో వయోజన విద్య ఉప సంచాలకులు హాజీబేగ్, ఉప విద్యాధికారి యు వి. సుబ్బారావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యమ్.వెంకటేశ్వర ప్రసాద్, డిపిఒ ఏవో పి. రవికుమార్, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం శాసనసభ నియోజక వర్గానికి సంబంధించి పోలింగ్ స్టేషన్‌ల వారీగా ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ జరిగినట్లు శుక్రవారం ఎన్నికల అధికారి చంద్రలీల తెలిపారు. నియోజకవర్గంలోని మొత్తం ఓటర్ల సంఖ్య 2,65,157 కాగా, వీరిలో పురుష ఓటర్లు 1,28,314 మంది, మహిళా ఓటర్లు 1,36,818 మంది మరియు ఇతరులు 25 మంది ఉన్నారన్నారు. వీరు కాకుండా రక్షణ రంగంలోని సర్వీస్ ఓటర్లు 71 మంది, విదేశాలలో ఉన్న భారతీయ ఓటర్లు 44 మంది కలరు. ప్రతి వెయ్యి మంది పురుష ఓటర్లకు 1066 మంది మహిళా ఓటర్లు కలరు. మహిళా ఓటర్లు పురుషుల కంటే 8,504 మంది ఎక్కువ ఉన్నారన్నారు.

పథకాల అమలుపై సమీక్ష

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు వి.సరోజినీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు సమావేశంలో ప్రభుత్వ పథకాలు అమ లుపై సమీక్షించారు. మండల పరిషత్ నిధులు మంజూరు కాబడిన పనులపై చర్చించారు. వివిధ గ్రామంలో అభివద్ధి పనులు రోడ్లు, హ్యాండ్ పంపు నిర్మాణం నిమిత్తం రూ.22.00 లక్షల అంచనా విలువతో పనులు మంజూరుకు తీర్మానం ఆమోదించినట్లు ఎండి శేషగిరిరావు తెలిపారు. ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

మనుషుల అక్రమ రవాణా అరికట్టడం అందరి బాధ్యత



ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మనుషుల అక్రమ రవాణాను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ, ఏరియా కోఆర్డినేటర్ రంగారావు, ఏపిఎం కృష్ణం రాజు,భూషణంలు అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మరియు మండల మహిళా సమాఖ్య తోట్లవల్లూరు కార్యాలయం ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణాపైన శుక్రవారం అవగాహనా కార్యక్రమంను స్థానిక మండల సమాఖ్య మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ను ఉద్దేశించి ఏరియా కోఆర్డినేటర్ రంగారావు మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉందని,ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురి అవుతున్నారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహనా కలిగి ఉండాలని, ముక్యంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతు న్నారన్నారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికీ అవగాహనా కల్పించి రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్ కుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ శివ, ఏపిఎంలు కష్ణంరాజు, భూషణం, అధ్యక్షురాలు హిమ కుమారి పాల్గొన్నారు.

బస్సు యాత్ర చేపట్టడం విడ్డూరం : టిడిపి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ ,పై దాడులు పెరిగాయని, అలాగే ఎంతోమంది హత్య గావింపపడ్డారని వీటికి కారణమైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారిని ఏదో ఉద్ధరించినట్లు సామాజిక చైతన్య యాత్రల పేరుతో బస్సు యాత్ర చేపట్టడం విడ్డూరంగా ఉందని టిడిపి కృష్ణా జిల్లా అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు నారాయణరావు విమర్శించారు. శుక్రవారం స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నారాయణరావు మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ, కార్పొరేషన్ల సబ్ ప్లాన్ నిధులు 1.14 లక్షల కోట్లు దారి మళ్ళించి వారిని అభివద్ధిని అడ్డుకున్న ముఖ్యమంత్రి ఏ మొహం పెట్టుకుని సామాజిక చైతన్య యాత్ర పేరుతో బస్సు యాత్రలు చేస్తున్నారు చెప్పాలని ప్రశ్నించారు. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ పంట కోతకు వచ్చిన దశలో పొలాలకు నీరందక రైతుల ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యలు గాలికి వదిలేసి బస్సు యాత్రల పేరుతో కాలక్షేపం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పాస్టర్ అసోసియేషన్ నాయకులు పి.కరుణ్ కుమార్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పురస్కారాల ప్రదానానికి పటిష్ట ఏర్పాట్లు

అధికారులకు కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు నవంబర్ 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న వైయస్సార్ లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ (జీవిత సాఫల్య), వైయస్సార్ ఎచీవ్‌మెంట్ (సాఫల్య) అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లతో విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఈ ఏడాది ఏడు రంగాల్లో 27 మంది ప్రముఖులకు అవార్డులను ప్రదానం చేయనుందన్నారు. వీటిలో 23 వైఎస్సార్ జీవిత సాఫల్య, 4 వైస్సార్ సాఫల్య అవార్డులు ఉన్నాయన్నారు. అవార్డు గ్రహీతలు లైజినింగ్ అధికారితో కలిసి కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారన్నారు. వారికి ఆహ్వానం పలికి వైఎస్ఆర్ సెల్ఫీ పాయింట్ వద్దకు తీసుకుని వెళ్లి సెల్ఫీ ఫోటో తీసిన అనంతరం వారికి కేటాయించిన ప్రత్యేక సీట్లలో ఆశీనులయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్కో అవార్డు గ్రహీతకు ఒక్కో టేబుల్‌ను వరుస క్రమంలో కేటాయించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవిత విశేషాలతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైయస్సార్ లైఫ్ టైం ఎచీవ్‌మెంట్, వైయస్సార్ ఎచీవ్‌మెంట్ అవార్డుల విశిష్టతను తెలుపుతూ ముద్రించిన బుక్‌లెట్‌లను ప్రతి ఒక్కరికి చేరేలా పంపిణీ చేయాలన్నారు. అవార్డుల ప్రదానం అనంతరం ముఖ్యమంత్రితో అవార్డు గ్రహీతలు గ్రూప్ ఫోటో తీసుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సభా వేదికను, ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

అంబేద్కర్ స్మృతివనం పనులు వేగవంతం చేయండి

పనులు, చేపట్టనున్న ప్రాజెక్టులపై సమీక్షించారు. వీటిలో భాగంగా విజయవాడ నగరానికి సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. 125 అడుగుల విగ్రహం ఏర్పాటుతోపాటు స్మృతివనం నిర్మాణాలు ప్రపంచ పర్యాటకులను కూడా ఆకర్షించేలా ఉండాలన్నారు. స్వరాజ్య మైదానంలో కన్వెన్షన్ సెంటర్, గ్రీనరీ పనులను వేగవంతం చేయాలన్నారు. మైదానం చుట్టూ ఉన్న ప్రదేశాలను, ఫుట్ పాత్లను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ప్రహరీ, లైటింగ్, గ్రానైట్, పాత్వే, వాటర్ ఫౌంటెయిన్, వెహికల్ పార్కింగ్, ఎలక్ట్రిసిటీ, ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ, సుందరీకరణ తదితర పనుల గురించి అధికారులు ఆయనకు వివరించారు. అలాగే విమానాశ్రయానికి వెళ్లే మార్గం వెంబడి సుందరీకరణ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, కృష్ణానది వెంబడి నిర్మించిన రక్షణగోడ వద్ద సుందరీకరణ చేపట్టాలని ఆదేశించారు. జగనన్న కాలనీల్లో నీటి సంరక్షణ, ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్, ఎస్‌టిపిల నిర్వహణ, పారిశుధ్యం కోసం తెస్తున్న అత్యాధునిక యంత్రాలను సద్వినియోగం వంటి అంశాలపై అధికారులకు చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఉన్నతాధికారులతోపాటు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కూడా పాల్గొన్నారు.





ఇంటి దొంగల గుట్టురట్టు

బంగారు ఆభరణాలను అతనికి పలు దఫాలుగా ఇవ్వగా, వాటిని దుర్గా ప్రసాద్ తన పేరుతో, బంధువుల పేరుతో వివిధ చోట్ల పలు బ్యాంకుల్లో తనఖా పెట్టి సుమారు రూ.74 లక్షలు తీసుకున్నాడు. ఈ కేసులో కంకిపాడు మణిప్పురం బ్రాంచ్ హౌస్‌కీపింగ్ పనులు చేసే మిట్టగడుకుల ప్రశాంతి...రెడ్డి వెంకట పావని గోల్డ్‌ను లాకర్ నుండి తీసేందుకు సహకరించింది. నేరం చేసేందుకు సహకరించిన ఏ 3 కొక్కిలిగడ్డ నాగబాబు అనే వ్యక్తి...దుర్గా ప్రసాద్‌కు వరుసకు తమ్ముడు. పావని, దుర్గా ప్రసాద్ తమ నేరాన్ని అంగీకరించారు. నిందితుల వద్ద సుమారు 7774.58 గ్రాముల 856 గోల్డ్ ప్యాకెట్స్, రూ.10,200 నగదు, నలుగురు వ్యక్తుల నుండి వారు వాడిన 8 సెల్‌ఫోన్లు, ఒక కారును రికవరీ చేసినట్లు ఎస్‌పి తెలిపారు. నిందితులను పట్టుకుని చోరీ సొత్తును రికవరీ చేసిన గన్నవరం ఎస్‌డిపిఓఆర్ జి.జయ సూర్య, సిసిఎస్ డిఎస్‌పి మురళీకృష్ణ, కంకిపాడు సిఐ వి.శ్రీనివాసరావు, ఇతర సిబ్బందిని ఎస్‌పి జాషువా అభినందించారు.

ఎండుతున్న వరి పొలాలకు నీరందించండి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ తదితరులు పరిశీలించారు. ఈసందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ వరిచేలు పాలు పోసుకునే దశలో, ఈత దశలో, చిరు పొట్ట దశలో ఉన్నాయని, సాగునీరు లేకపోవడంతో ఎండిపోతున్నాయని తెలిపారు. ఇప్పటికే రైతులు ఎకరానికి దాదాపు రూ.30 వేల వరకు ఖర్చుపెట్టారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షం పడక, సాగునీరు అందక ఒక్క పెందూరు గ్రామంలోనే కాకుండా జిల్లావ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో వరి పంట దెబ్బతింటోందన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సాగునీరు అందించి వరి పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. మీనమేషాలు లెక్కించకుండా పట్టిసీమ, పులిచింతల నుండి సరిపడా నీరు విడుదల చేయాలని కోరారు. దెబ్బతిన్న వరి పొలాలను రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు సర్వే చేసి బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం సాగునీరు సరఫరా చేసి వరి పొలాలను కాపాడాలని, దెబ్బతిన్న పొలాల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొదిలి వెంకన్న, వెంట్రపాటి రాంబాబు, వెంట్రపాటి శ్యాంబాబు, వనుమరెడ్డి సుబ్బారావు, వనుమరెడ్డి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే సమస్యల పరిష్కారానికి చర్యలు

కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీరావు మాట్లాడుతూ అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారుల సమక్షంలోనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు.

అధికారుల పనితీరుపై కలెక్టర్ అసహనం

కంచికచర్ల మండల అధికారుల పనితీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందనకు అధికారులంతా హాజరైతే చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించవచ్చన్నారు. గ్రామ, మండల స్థాయిలో పరిష్కరించగలిగే చిన్న చిన్న సమస్యలపై కూడా బాధితులు కలెక్టర్ కార్యాలయం వరకూ వచ్చి స్పందనలో ఫిర్యాదు చేస్తున్నారంటే అధికారుల పనితీరు అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా స్థానికంగా పరిష్కరించగలిగే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

45 అర్జీలు సమర్పణ

మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై 45 అర్జీలను అందజేశారు. కంచికచర్ల, పరిటాల తదితర గ్రామాల్లో బెల్టు షాపులు తొలగించాలని, అక్రమ లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని, స్థానిక గొట్టుముక్కల రోడ్డులో ఆక్రమణలు తొలగించాలని, స్థానిక నెహ్రూ సెంటర్ నుంచి భవన థియేటర్ వరకు ధ్వంసమైన ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, రైతుల పొలాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు తీసుకురావాటానికి దారి సమస్యను పరిష్కరించాలని అర్జీలు సమర్పించారు. రేషన్ కార్డు, పక్కా గృహాలు, నివేశన స్థలాలు, తాగునీటి సమస్య, భూముల సరిహద్దు వివాదాలు తదితర సమస్యలపైనా అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జె.సునీత, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీకుమార్, జడ్‌పి సిఇఓ వి.జ్యోతిబసు, డిపిఓ జయచంద్ర గాంధీ, సోషల్ వెల్ఫేర్ అధికారి బి.విజయభారతి, ఐసిడిఎస్ జి.ఉమాదేవి, జిల్లా హౌసింగ్ అధికారి రజని కుమారి, డిసిహెచ్ఎస్ బి.సి.కె నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ జె.ఇందుమతి, ఎంపిడిఓ కె.శిల్ప, తహశీల్దారు శంకరబాబు, జడ్‌పిటిసి సభ్యులు వేల్పుల ప్రశాంతి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉమ్మడి కృష్ణాలో 31.22 లక్షల ఓట్లు

అధికంగా ఉన్నారు. అత్యధికంగా సెంట్రల్ నియోజకవర్గంలో లక్షా 32 వేల 902 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో 94,936 మంది ఓటర్లు ఉన్నారు. ఆన్‌లైన్ ద్వారా 2024 జనవరి 1వ తేదీకి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా చేరేందుకు అవకాశం కల్పించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల అనంతరం తుది జాబితా 2024 జనవరి ఐదో తేదీన ప్రకటించనున్నారు.

కృష్ణాజిల్లాలో చేర్పులు, మార్పులకు 63,593 దరఖాస్తులు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలనే లక్ష్యంతో ఎన్నికల సంఘం నిరంతరం ఓటర్ల నమోదు ప్రక్రియను కొనసాగిస్తోంది. నూతన ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు, ఒకే ఓటరు పేరు డబుల్ ఎంట్రీలతో ఉంటే వారి పేర్లు, మృతి చెందిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించారు. రాష్ట్రంలో దొంగ ఓట్ల నమోదు, ప్రత్యర్థుల ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ అధికారులకు సవాల్‌గా మారింది. ఈ పరిస్థితుల్లో కృష్ణాజిల్లాలో నోటర్ల చేర్పులు, తొలగింపులకు 63,593 దరఖాస్తులు రాగా, పరిశీలన అనంతరం 42,424 దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. 21,169 మందికి ఓటు హక్కు కల్పించారు. గన్నవరం నియోజకవర్గంలో 10,994 దరఖాస్తులురాగా, 7,677 తిరస్కరించారు. గుడివాడలో 9,998 దరఖాస్తులకుగాను 9,595, పెడనలో 6,007 దరఖాస్తులకు 3,871, మచిలీపట్నంలో 11,013 దరఖాస్తులకు 6,653, అవనిగడ్డలో 6,639 దరఖాస్తులకు 2,435, పామర్రులో 5,430 దరఖాస్తులకు 2,235, పెనమలూరులో 13,512 దరఖాస్తులకు 9,958 తిరస్కరించారు.

బాలికల్లో రక్తహీనత నివారణకు కృషి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు


ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని బాలికల్లో రక్తహీనత సమస్యను అధిగమించేందుకు ప్రణాళిక బద్ధంగా మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు విద్యాశాఖాధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో విద్యాశాఖ అధికారులతో బాలికల్లో రక్తహీనత తగ్గించుట, స్థూల నమోదు నిష్పత్తి అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత నెల 30వ తేదీ నాటికి 6,761 మంది బాలికలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్నట్లు ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం తెలుస్తోందన్నారు. ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఆ బాలికలకు, వారి తల్లిదండ్రులకు రక్తహీనత నుండి బయటపడేందుకు ఆహారపు అలవాట్లు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు, పౌష్టికాహారం, ఐరన్ మాత్రలు ఎంత మేరకు ఇస్తున్నారో తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసు కున్నారు. రక్తహీనత ఉన్న బాలికలను ఉపాధ్యాయులు దత్తత తీసుకున్నారా లేదా అని కలెక్టర్ విచారించారు. అందరూ తీసుకున్నారని జిల్లా విద్యాధికారి తహేరా సుల్తానా జిల్లా కలెక్టర్ కు వివరించారు. రక్తహీనతకు కారణాలు వెలికి తీసి విశ్లేషించి తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన పోషకాహారం అందించే విధంగా సూచించాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి కుటుంబ వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా లేదా అని కలెక్టర్ విచారించారు.గ్రామాల్లో కూడా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు కూడా బాలికలను దత్తత అప్పగించి ఆ బాలికలు సరిగా మందులు తీసుకుంటున్నారా లేదా అని కలెక్టర్ విచారించారు.అలాగే జిల్లాలో నూటికి నూరు శాతం బడి ఈడు లేదా కళాశాల ఈడు పిల్లలందరూ విద్యాసంస్థల్లో తప్పనిసరిగా చేరి చదువుకోవాలన్నారు. ఆర్ఐఓ రవికుమార్, డివి ఈవో ప్రసాదు, ఉప విద్యాధికారులు విబి సుబ్బారావు, ఐ.పద్మారాణి పాల్గొన్నారు.

విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-ఘంటసాల : ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వావిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాలలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా మహిళలకు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై మూడురోజుల నైపుణ్య శిక్షణా కార్యక్రమం తొలిరోజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.వి.కె ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డా.పి.శ్రీలత మాట్లాడుతూ చిరుధాన్యాల మొక్క ప్రాముఖ్యతను, ఆరోగ్య ప్రయోజనాలను, అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం -2023 యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిని పొందాలని కోరారు. గహ విజ్ఞాన శాస్త్రవేత్త జి.కష్ణవేణి మాట్లాడుతూ వివిధ రకాల చిరుధాన్యాలను వాడటం వల్ల లభించే పోషక విలువలను, ఆరోగ్య ప్రయోజనాలను వివరించి, వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులను తెలిపారు. రాగులతో రాగి లడ్డూ, రాగి బిస్కెట్లు తయారు చేయటాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు డా.వి.మంజువాణి, జె.యశ్వంత్ కుమార్, డా.కె.దేవతి. డా.ఎం.వెంకటలక్ష్మి, దాలిపర్రు గ్రామ సర్పంచ్ డి.శాంతకుమారి, దాలిపర్రు, తాడేపల్లి, ఉత్తరచిరువోలులంక గ్రామాల మహిళలు 30 మంది పాల్గొన్నారు.

కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం పురిటిగడ్డ వ్యవసాయ పరపతి సంఘం కు స్థానిక ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ బాబు 40 వేల రూపాయలు విలువైన కంప్యూటర్ ను శుక్రవారం సొసైటీ ఛైర్ పర్సన్ యార్లగడ్డ సత్యాంజనేయ ప్రసాద్, కార్యదర్శి కంఠంనేని నాగేశ్వరరావు లకు అందచేశారు.



కంప్యూటర్ బహూకరిస్తున్న ఐవిఎం డైరెక్టర్ సురేష్ బాబు

తెగుళ్ల నివారణపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్: అయిల్పామ్ తోటల్లో సరైన సస్యరక్షణ చర్యలు, మేలైన యాజమాన్య పద్ధతులతో మాత్రమే తెగుళ్లను నివారించి అధిక దిగుబడులు సాధ్యమని మండల ఉద్యానవనశాఖ అధికారి హరిశ్చంద్ రైతులకు సూచించారు. వేలేరులో శుక్రవారం ఉద్యానవనశాఖ మరియు పతంజలి అయిల్పామ్ ఫ్యాక్టరీ సంయుక్తంగా రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తెగుళ్ల నివారణకు పశువుల ఎరువు, వేపపిండితో ట్రైకోడెర్మా జీవశిలీంద్రాన్ని కలిపి మొక్కలకు అందించే విధానాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు సోదాహరణంగా చేసి చూపారు. ప్రస్తుతం ఆయిల్పామ్ తోటల్లో కాండం మొదలు కుళ్లు తెగులు ఎక్కువగా కనిపిస్తోందని తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.తోటలను పరిశుభ్రంగా ఉంచడం, తెగులుసోకిన చెట్ల నుండి ఆరోగ్యకమరమైన చెట్లకు సోకకుండా వేరు చేసి వేపపిండితో కలిసి శిలీంద్రాన్ని వేసి తగిన రక్షణ చర్యలు తీసుకోవడం లాంటి యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. తోట మొత్తం తెగులు సోకినట్లు కనబడితే ఎకరానికి 300కేజీల పశువుల ఎరువుతో 6కేజీల ట్రైకోడెర్మా విరిడిని కలిపి చెట్టుకు 5కేజీల చొప్పున వేయడం వల్ల తెగుళ్ల ఉదతి తగ్గించవచ్చన్నారు. అవసరమైతే ఉద్యానవనశాఖ సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు. అయిల్పామ్లో అధిక దిగుబడులు సాధించేలా పతంజలి ఫ్యాక్టరీ యాజమాన్యం' అందించే సాంకేతిక సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీజీఎం జి. వీరేంద్రచౌదరి సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వై. శరత్బాబు, పాతూరి కొండలరావు, దోనవల్లి శ్రీనివాసరావు, అవిర్నేని రైతులు, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష'లో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గన్నవరం : పేదవాడికి ఖరీదైన వైద్యం చేరువ కావాలన్న ఉద్దేశంతో దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల బాటలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పయనిస్తున్నారని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. శుక్రవారం గన్నవరం మండలం దావాజీ గూడెం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ బడుగు బాలమ్మ చేతుల మీదుగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆరోగ్య కార్యకర్తలను పంపించి ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడమే కాకుండా ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతోమందికి వైద్యులతో పరీక్షలు చేయించడంతో పాటు మందులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. అనంతరం జరిగిన శిబిరంలో వైద్యులు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ అనగాని రవి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, ఎంపీడీవో సత్య కుమార్ హాజరయ్యారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ :** మచిలీపట్నంలోని 22వ డివిజన్ ముస్తాకన్‌పేటలో రాంజీ హైస్కూల్ నందు శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మచిలీపట్నం నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైద్యాధికారులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఆమె పలురకాల వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి , పలువురు కార్పొరేటర్లు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్:** రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని మల్లవల్లి సర్పంచ్ కట్టుబోయిన నాగమణి అన్నారు.శుక్రవారం బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని స్థానిక వైసీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి సురేష్ పర్యవేక్షణలో వైద్యులు మంజూష, ఇతర వైద్యులు1050 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిని సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసి అవసరమైన వారికి మందులు అందించారు. వైద్య శిబిరంలో సర్పంచ్ నాగమణి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కో ఆప్షన్ సభ్యులు షేక్ అనూష, గ్రామ నాయకులు రంగారావు, ఎంపీటీసీ చాగిరి వెంకట్ నారాయణ పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ నాగమణి

విద్యార్థినికి మెరుగైన వైద్యం అందజేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : ప్రసాధంపాడు ప్రాంతంలో ఉన్న మాస్టర్ మైండ్స్ పాఠశాలలో గాయపడ్డ ఐశ్వర్య 4వ తరగతి విద్యార్థినికి మెరుగైన వైద్యం చేయించాలని తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ నాయకులు స్కూల్ ముందు శుక్రవారం ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. వెంకటేశ్వరరావు మాట్లా డుతూ గురువారం మధ్యాహ్నం సీలింగ్ ఫ్యాన్ ఊడిపడి ఐశ్వర్య కు కంటి దగ్గర పెద్ద గాయం అయ్యిందనీ అన్నారు. యాజమాన్యం ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కు తీసుకువెళ్ళి నామమాత్రం వైద్యం చేయించారనీ తెలిపారు. తల్లిదండ్రులు హాస్పటల్ కు తీసుకువెళ్లాగా విద్యార్థిని కంటి కింద గాయానికి ఏడు కుట్లు పడ్డాయని, గాయపడ్డ విద్యార్థినికి సరైన వైద్యం అందించకుండా స్కూలు యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించరని అన్నారు.స్కూల్ యాజమాన్యం విద్యార్థిని పరిస్థితిని తెలుసుకోక పోగ తల్లిదండ్రులు ఫోన్ చేస్తున్న, స్కూల్ కి వెళ్ళిన అందు బాటులో లేరని, యాజమాన్యం విద్యార్థినికి మెరుగైన వైద్యం చేయించాలని తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేపట్టగా స్పందించిన యాజమాన్యం వైద్య కర్చులు మొత్తం భరిస్తామని హమీవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు ప్రవీన్, నాయకులు తల్లిదండ్రులు పీటర్, ప్రశాంతి, శీలం.దాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నిరసన

ప్రజాశక్తి-పమిడిముక్కల : చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమమని, వెంటనే విడుదల చేయాలని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కుమార్ రాజా అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని మేడూరు గ్రామంలో 'జనంతో నేను' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, కొల్లూరు బాబ్జి, గొల్లపల్లి సురేష్ రాజు, కొండలరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ డయాబెటిస్ సంరక్షణ అందించేందుకుగాను సెలెవిడా వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి ఈశ్వర్ తెలిపారు. నగరంలోని వెల్‌నెస్ సెంటర్‌నందు మాట్లాడుతూ టైప్ -2 డయాబెటిక్, ప్రీ డయాబెటిస్ వ్యక్తుల కోసం ఈసంస్థ ద్వారా వైద్య సేవలను పొందవచ్చని తెలిపారు. డయాబెటిస్ ఉన్న వారు ఎటువంటి ఆహారం తీసుకోవాలో అవగాహన కల్పించడం కోసం వారికి కావాల్సిన ఆహారం కూడా అందించే విధంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, స్నాక్స్, పానీయాలు, భోజనాలు వంటి వాటిని ఈవెల్‌నెస్ సెంటర్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : పోలీస్ అమరల సంస్కరణ దినోత్సవం 2023 వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ పి జాషువా ఆదేశాల మేరకు అవనిగడ్డ డి.ఎస్.పి పి. మురళీధర్ ఆధ్వర్యంలో అవనిగడ్డ సీఐ ఎల్ రమేష్ పర్యవేక్షణలో అవనిగడ్డ సబ్ డివిజన్ లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బందికి శుక్రవారం అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో వ్యాసరచన డిబేట్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు త్వరలో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందిస్తామని సీఐ రమేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సబ్ డివిజన్ కి సంబంధించిన అవనిగడ్డ, నాగాయలంక, చల్లపల్లి పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్లు జి రమేష్ ,సుబ్రహ్మణ్యం, చినబాబు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలి : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ : ప్రతి టిడిపి కార్యకర్త సైనికుడిలాగ పనిచేయాలని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రావి అదేశాల మేరకు గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరితో కలసి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు 9,10 క్లస్టర్‌లో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, బూత్ కన్వీనర్‌లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మీద జరుగుతున్న అక్రమ కేసులు, భువనమ్మ ప్రారంభించిన నిజం గెలవాలి అనే కార్యక్రమం, లోకేష్ పున ప్రారంభించనున్న యువగళం కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

నేడు అవనిగడ్డ మండల సమావేశం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీపీ తుంగల సుమతి దేవి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం. మరియాదేవి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మూడు గంటలకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులంతా తప్పక హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

అండర్-19 సైక్లింగ్, రెజ్లింగ్ జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎస్‌జిఎఫ్ఐ) ఆదేశాల మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కష్ణాజిల్లా ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ - 19 బాలుర, బాలికల సైక్లింగ్, రెజ్లింగ్ జిల్లా జట్ల ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. సైక్లింగ్ సెలెక్షన్స్‌ను వికాస్ విద్యాసంస్థల వద్ద వికాస్ గ్రూపు ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాస్ ప్రారంభించారు. వికాస్ కాలేజీ గేటు నుంచి ఇండ్లాస్ శాంతివన్ వరకు సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాల బాలికలను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. అండర్ -19 బాలుర, బాలికల జట్లు వచ్చే నెల 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు బాపట్లలో జరగనున్న ఎస్‌జిఎఫ్ఐ అంతర్ జిల్లాల పోటీలలో పాల్గొననుంది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇటీవల క్రీడలకు ఆదరణ విపరీతంగా పెరిగిందన్నారు. క్రీడలలో రాణించిన వారికి ఉన్నత విద్యా ప్రవేశాలతో పాటు ఉద్యోగావకాశాలు లభిస్తుండటంతో తల్లిదండ్రులు కూడా క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. దీనికితోడు జాతీయస్థాయిలో రాణించిన వారికి ప్రభుత్వం లక్షలాది రూపాయల నగదు ప్రోత్సాహాలను అందజేస్తుందని తెలిపారు. సైక్లింగ్ పోటీల నిర్వహణకు వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, వికాస్ గ్రూపు ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆఫీసర్లు శేఖర్ రెడ్డి ఫణి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె సుగుణరావు, అండర్ -19 సైక్లింగ్ ఎంపికల పరిశీలకురాలు శ్యామల, వ్యాయామ అధ్యాపకులు ఎంవి సత్యప్రసాద్, టి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

రెజ్లింగ్ పోటీలకు విశేష స్పందన

ఎస్‌జిఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల అండర్-19 బాలుర, బాలికల విభాగాల రెజ్లింగ్ జిల్లా జట్ల ఎంపికలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల నుంచి విద్యార్థులు రెజ్లింగ్ సెలెక్షన్స్‌కు హాజరయ్యారు. ఈ ఎంపికలను నున్న జడ్పీ హైస్కూల్ ఆడిటోరియంలో అండర్-19 విభాగం పరిశీలకురాలు శ్యామల ప్రారంభించారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా జట్లకు ఎంపిక చేశారు. వచ్చే నెల 11, 12, 13 తేదీలలో నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే అంతర్ జిల్లాల రెజ్లింగ్ పోటీలు జరగనున్నాయి.



15న బహిరంగ సభను జయప్రదం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-వన్‌టౌన్: నవంబర్ 15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం విజయవాడ పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో రెండో రోజు 40, 41, 42 డివిజన్లలో ప్రచార పాదయాత్ర నిర్వహించారు. సాయంత్రం కేదారేశ్వరపేట, పెజ్జోనిపేట ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్యబాబు, నాయకులు కే సూరిబాబు, ఎస్ సుబ్బారెడ్డి, ఈవి నారాయణ, బి.అచ్చేశ్వరరావు, బాలరాజు, పంబ కోటేశ్వరరావు, కె.రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌రామ్ గ్రూప్‌తో వేవ్స్ అబోర్డ్స్ ఒప్పందం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విదేశీ పెట్టుబడులతో భారీ పరిశ్రమలు రాబోతున్నాయని, నగరానికి విదేశీ పెట్టుబడులు వెల్లువెత్తనున్నాయని ఎస్ రామ్ గ్రూప్ వైస్ చైర్మన్ డాక్టర్ కుమారన్ స్వామి అన్నారు. ఈ విషయమై విజయవాడ నగరంలోని గేట్ వే హోటల్‌లో శుక్రవారం నాడు ఎస్ రామ్ గ్రూప్, వేవ్స్ అబోర్డ్స్ 'సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన వెల్లడించారు. యూకే దేశానికి చెందిన ఎస్ రామ్ గ్రూప్ మరియు విశాఖపట్నంకి చెందిన వేవ్స్ అబోర్డ్స్ అడాప్స్ భాగస్వామ్యంతో సుమారు 9146 కోట్ల రూపాయలతో బిజినెస్ పార్క్‌ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్, ఇంటర్నేషనల్ స్కూల్ మరియు లగ్జరి కంఫర్ట్ రెసిడెన్షియల్ కమ్యూనిటీ వంటివి నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా సుమారు 9146 కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నామని ఎస్ రామ్ గ్రూప్ వైస్ చైర్మన్ డాక్టర్ కుమారన్ స్వామి తెలియజేశారు.



దుర్గమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. అమ్మవారికి సారె సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్య దీప యాదవ్, తూమాటి పరశురాం-శిరీష, అశ్వని-లింగరాజు, జస్వంత్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



29న కళాకారులకు అవార్డులు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వినోద, విజ్ఞాన కార్యక్రమాలను అందిస్తున్న జీ తెలుగు ఛానల్ ప్రతిభావంతులైన కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలను కుటుంబం అవార్డుల పేరుతో సత్కరించనుందని ఈకార్యక్రమం ఈనెల 29వ తేదీన జరుగుతుందని జీ ఛానల్ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఎస్.రావు తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది ప్రతిభావంతులు వివిధ కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారని తెలిపారు. ఇందులో భాగంగానే వారిని సత్కరించాలనే ఉద్దేశంతో ఈ నెల 29వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు జరిగే కార్యక్రమంలో సత్కరించి జీ తెలుగు కుటుంబం అవార్డులను అందచేయనున్నట్లు తెలిపారు.

రైల్వే ఎస్‌పి కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్



మాట్లాడుతున్న డిఎస్‌పి నాగరాజురెడ్డి

లా కళాశాల విద్యార్థులకు ఆయుధాల పట్ల అవగాహన కల్పిస్తున్న పోలీసు సిబ్బంది

ప్రజాశక్తి-విజయవాడ: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విజయవాడ రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. రైల్వే ఎస్పీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి రైల్వే డిఎస్‌పి పి.నాగరాజు రెడ్డి అతిథిగా హాజరయ్యారు. ఈ ఓపెన్ హౌస్‌లో విజయవాడ కానూరులోని వెలగపూడి

ఆయుధాలపై లా కళాశాల విద్యార్థులకు అవగాహన

దుర్గాంబ సిద్ధార్థ లా కళాశాల ప్రొఫెసర్లు సిహెచ్ శ్రీనివాసరావు, అనురాధ, పుష్ప, కిరణ్, 200 మంది లా విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఆర్ఐ సురేష్, ఇతర సిబ్బంది పోలీస్ ఆయుధాలపై అవగాహన కల్పించారు. 303, ఎల్ఎంజి, ఎస్ఎల్ఆర్, ఏకే 47, కార్బన్, రివాల్వర్, పిస్టల్, స్టోన్ గార్డ్‌ల ఉపయోగం, అవి పనిచేసే, ఉపయోగించే విధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ యు.బంగారు రాజు, విజయవాడ జిఆర్‌పి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఒ పి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



దీపావళి షాపోత్సవ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: స్వదేశీయంగా అభివద్ధి చెందిన ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ యొక్క డిజిటల్ బీ2బీ దీపావళి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ రీజనల్ హెడ్ కే.రాజేష్ తెలిపారు. నిడమానూరు లోని ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలియచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ బీ2బీ సభ్యుల కోసం దీపావళి షాపోత్సవ్‌ను ఈ నెల 25 నుండి నవంబర్ 12 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. 'బోలో ఫైదే కి బోలి' అనే ట్యాగ్‌లైన్‌తో జరిగే ఈ వార్షిక విక్రయం మొత్తం 26 స్టోర్‌లలో అలాగే ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యాప్‌లో అందుబాటులో ఉంటుంది అన్నారు.. తమ ట్యాగ్‌లైన్‌కు అనుగుణంగా, దీపావళి షాపోత్సవ్ విభిన్న విభాగాలలో ఈ సీజన్‌లో అతిపెద్ద డీల్‌లను వేడుక చేసుకుంటుందన్నారు.

'మహిళాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 11 వ వార్డు దుర్గాపురంలో కనకదుర్గ మహిళా పరస్పర సహాయ సహకారా సంఘం ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు ఏర్పాటు చేసిన మహాజన సభలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో రుణ మాఫీ మరియు సున్నా వడ్డీ కే రుణం ఇచ్చి మాట నిలబెట్టుకున్న ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, కౌన్సిలర్లు పందుల రోశయ్య, కాటగాని నరసింహారావు, పట్టణ చేనేత విభాగ అధ్యక్షులు పెంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

8న విద్యాసంస్థల బంద్ : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నవంబర్ 8న కేజీ నుండి పీజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు కోరారు. శుక్రవారం బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు చేయాలని, రాష్ట్ర అభివృద్ధి పట్ల బిజెపి నేతల నిర్లక్ష్యం విడనాడాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షలు నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు ప్రత్యక్షంగా ఆందోళనల్లో పాల్గొనడంతో పాటు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్ మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఎలా ప్రైవేటీకరణ చేస్తారని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ సాధనే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



మట్టి ఖర్చులకు రూ.10 వేలు అందజేత

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని గొల్లపూడి గ్రామానికి చెందిన రాచబంటి సావిత్రి అనారోగ్యంతో మృతిచెందింది. స్థానిక సహకార సంఘం సభ్యురాలు అయినందున ఇన్సూరెన్స్ సొమ్ము మంజూరైనట్లు సహకార సంఘ చైర్మన్ పోట్రు శశాంక్ తెలిపారు. ఈ నేపథ్యంలో మట్టి ఖర్చులకు శుక్రవారం బాధిత కుటుంబానికి రూ.10 వేలు అందజేసినట్లు శశాంక్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో బత్తిన శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు డి గోపాలరావు పాల్గొన్నారు.

నేడు తిరుమలగిరి దేవస్థానం మూసివేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: చంద్రగ్రహణం కారణంగా మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని శనివారం సాయంత్రం నాలుగు గంటల నుండి మూసివేసి ఆదివారం ఉదయం దేవాలయ సంప్రోక్షణ అనంతరం పది గంటలకు తెరవనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సి జయప్రకాశ్‌బాబు తెలిపారు. యాత్రికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

31న పేటకు ఉపముఖ్యమంత్రి రాక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ పురపాలక సంఘ పరిధిలో రూ.2.32 కోట్లతో నిర్మాణం పూర్తి చేసిన భవనం, భోజనశాలను ప్రారంభించేందుకు ఈ నెల 31వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజన్నదొర జగ్గయ్యపేట రానున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. పనులను శుక్రవారం రంగాపురం రాఘవేంద్ర పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.